
# బీఆర్ఎస్‌లో చేరికల వెల్లువ

- పార్టీలో చేరిన బీఎస్పీ ధర్మపురి నియోజకవర్గ ఇన్ చార్జి తడగొండ నాగరాజు
- కండువా కప్పి ఆహ్వానించిన బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్



పెగడపల్లి : మంత్రి ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి నాగరాజు

పెగడపల్లి, నవంబర్ 20: బీఆర్ఎస్ పార్టీ ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో సోమవారం పెగడపల్లి మండలం ఐతుపల్లి గ్రామానికి చెందిన బీఎస్పీ ధర్మపురి నియోజకవర్గ ఇన్ చార్జి తడగొండ నాగరాజు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కరీంనగర్‌లోని క్యాం పు కార్యాలయంలో మంత్రి ఈశ్వర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, సర్పంచ్ జిట్టబోయిన కొండయ్య, కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ రహీం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పలుమారు విజయ్‌యాదవ్, తడగొండ సాగర్, పార్టీ నాయకులు ద్యావ వెంకటరెడ్డి, గోలి సంజీవరెడ్డి, ఎండీ జానీ పాషా, జెరిపోతుల శ్రీనివాస్, నల్లాల చందు, పలుమారు సత్యం పాల్గొన్నారు.



గొల్లపల్లి : చిరుత శ్రీనివాస్‌ను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

గొల్లపల్లి, నవంబర్ 20: ధర్మపురి నియోజకవర్గంలోకి వలసల జాతర కొనసాగుతున్నది. కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరుతున్నారు. లొత్తునూర్‌కు చెందిన జిల్లా పెరుక సంఘం ఉపాధ్యక్షుడు చిరుత శ్రీనివాస్ సోమవారం ధర్మపురిలో మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు అతడిఅనుచరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో చెందోలి ప్యాక్స్ చైర్మన్ మాధవ రావు, మాజీ సర్పంచ్ చిరుత రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొప్పుల ఈశ్వర్‌నే గెలిపించుకుందాం



వెల్గటూర్: జగదేవ్‌పేటలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు




గొల్లపల్లి : ప్రచారం చేస్తున్న నాయకులు

## గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

ధర్మపురి/ధర్మపురి రూరల్, నవంబర్ 20: పట్టణంలోని పలు వార్డుల్లో, మండలం లో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని నాయకులు గడగడపకూ తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. ప్రచారంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ అరుణ, ఎంపీపీ చిట్టిబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు వేణు, అశోక్, యూనస్, అనంతుల విజయలక్ష్మి-లక్ష్మణ్, వొడ్నాల ఉమాలక్ష్మి-మల్లేశం, పురాణపు కిరణ్మయి-సాంబమూర్తి, తరాల కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు అలీం, వసంత్, నాయకులు సంగి శేఖర్, ఇనుగంటి వెంకటేశ్వరరావు, భారతపు మంజుల-గుండయ్య, గడ్డం బాలరాజు, కాశెట్టి విజయ్, హరిబాబు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులున్నారు..

పెగడపల్లి, నవంబర్ 20: నందగిరి గ్రామంలో బీఆర్ఎస్ ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు సోమవారం నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, పార్టీ ఇన్‌చార్జి నారెడ్డి రాజిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సుంకరి మమత, గ్రామ శాఖ అధ్యక్షుడు మాల రవి తోపాటు తదితరులున్నారు.

వెల్గటూర్, నవంబర్ 20: జగదేవ్‌పేట, కిషన్‌రావుపేట, ఎండపల్లి మండలంలోని గొడిసెలపేట గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను వివరిస్తూ కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కునమల్ల లక్ష్మి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోగ రాజయ్య, సర్పంచులు మేర్గు కొమురయ్య, గాగిరెడ్డి లింగమ్మ-రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనుగోటి విజయరంగారావు, నాయకులు చొప్పదండి బుచ్చిలింగం, గౌరి చిరంజీవి, ఇంజపురి అంజి, తిరుపతి, సతీశ్, నైనాల పెద్దయ్య, లచ్చిరెడ్డి, క్యాతం రవి, వెంకటేశ్, సంజీవ్, కొమురయ్య, సురేందర్, స్వామి, గంగయ్య, తదితరులు ఉన్నారు.



ధర్మపురి: ఆరెపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

గొల్లపల్లి, నవంబర్ 20: గొల్లపల్లి, శంకర్రావుపేట గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్తయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, మాజీ చైర్మన్లు లింగారెడ్డి, నారాయణ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి-గంగారెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు జలంధర్, మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, నాయకులు తిరుపతి, రమేశ్, మహేశ్, వీరస్వామి, గంగాధర్, శ్రీనివాస్, సత్యం, గణేశ్, రత్నం, కన్ను తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో కొప్పుల ఈశ్వర్

# నా ప్రాణం ఉన్నంత వరకూ ఇథనాల్ ఫ్యాక్టరీ పెట్టనివ్వను

- ఇదివరకే చెప్పా.. ఇప్పుడూ ఓట్టేసి చెబుతున్నా
- నాకు సొంత ఎజెండా లేదు.. మీ ఎజెండానే నా ఎజెండా
- కాంగ్రెస్ నాయకుల దుష్ప్రచారం నమ్మొద్దు
- అదే స్థలంలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేస్తున్నాం
- ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- వెల్గటూర్ మండలంలో ప్రజా ఆశీర్వాద యాత్ర



ప్రజా ఆశీర్వాద యాత్రలో మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్, నవంబర్ 20: స్తంభంపల్లిలో ప్రతిపాదించి, తర్వాత ప్రజాభీష్టం మేరకు రద్దు చేసిన ఇథనాల్ ఫ్యాక్టరీని మళ్లీ ఏర్పాటు చేస్తారని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న దుష్ప్రచారం నమ్మొద్దు. ఈ ప్రాంత ప్రజలకు నేనొక్కటే చెబుతున్నా. నా ప్రాణం ఉన్నంత వరకు ఇక్కడ ఇథనాల్ ఫ్యాక్టరీ పెట్టబోమని మన ఊరు వేంకటేశ్వర స్వామి మీద ఒట్టు వేసి చెబుతున్నా' అని ధర్మపురి అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని, బట్ట కాల్చి మీద వేయాని, కాంగ్రెస్ నేతలు చేస్తున్న దుష్ప్రచారం చేస్తున్నారని, వారి మాటలు నమ్మొద్దని సూచించారు. అదే స్థలంలో వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేయడానికి భూమి పూజ కూడా చేశామని చెప్పారు. సోమవారం వెల్గటూర్ మండలం కప్పరావుపేట, శాఖాపూర్, వెంకటాపూర్, స్తంభంపల్లి గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల మంత్రి మాట్లాడుతూ, అసత్యాలు, అబద్ధాలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారి మాటలు నమ్మవద్దని సూచించారు. కరెంట్ కావాలా.. కాంగ్రెస్ కావాలా ఆలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ 9 ఏండ్ల కాలంలో అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలిపారని అన్నారు. 60 ఏండ్ల కాలంలో కరెంట్ కష్టాలను అనుభవించామని, మళ్లీ అవే రోజులు వస్తాయాని గుర్తు చేశారు. మూడున్నరేళ్ల కాలంలో ప్రాజెక్టులు నిర్మాణం చేసి సాగు, తాగు నీరు అందించారని అన్నారు. దళితుల తల రాతలు మార్చేది దళితబంధు మాత్రమేనని, వచ్చే ప్రభుత్వంలో హుజూరాబాద్ నియోజకవర్గం తరహాలో ధర్మపురి లోని అన్ని కుటుంబాలకు ఒకే సారి ఇవ్వనున్నట్లు తెలిపారు. తనకు సొంత ఎజెండా లేదని, మీరే నాకు ఎజెండా అన్ని, అన్ని కాలాల్లో అందుబాటులో ఉండే నాయకుడినని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కునమల్ల లక్ష్మి, జడ్పీటీసీ సుధారాణి, ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్, సర్పంచులు దావుల నీల-లక్ష్మణ్, బాలసాని రవి, చల్లూరి రూపారాణి, ఎంపీటీసీలు మూగల రాజేశ్వరి-సత్యం, పోడేటి సతీశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చల్లూరి రాంచందర్‌గౌడ్, సింహాచలం జగన్, నాయకులు గంధ్ర రంగారావు, పొనుగోటి రామ్మోహన్‌రావు, గంధ్ర సుధీర్‌రావు, రంగారావు, గంగుల అశోక్, గాజుల మల్లేశ్, మహిళలు పాల్గొన్నారు.

## నేడు ధర్మారంలో ప్రజా ఆశీర్వాద యాత్ర

ధర్మారం, నవంబర్ 20: మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద యాత్రలో ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొంటారని పార్టీ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కొత్తపల్లి, 11 గంటలకు బొమ్మారెడ్డిపల్లి, మధ్యాహ్నం 2 గంటలకు ధర్మారం, సాయంత్రం 4 గంటలకు ఖిలావనపర్తిలో ఈశ్వర్ పర్యటిస్తారని వివరించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేస్తారని పేర్కొన్నారు.